



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జనవరి 11, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నేను సోషల్ డాక్టర్!: సీఎం రేవంత్

**ప్రజల ఆరోగ్యమే తన ప్రధాన బాధ్యత అని స్పష్టం**

- వైద్యులు సమాజానికి దిక్సూచి లాంటి వారని వ్యాఖ్య
- స్కిల్స్ అప్‌డేట్ కాకపోతే కెరీర్‌కు బ్రేక్ తప్పదని హెచ్చరిక
- ఆధునిక టెక్నాలజీతో వైద్య రంగం వేగంగా మారుతోందని సూచన
- గుండె జబ్బుల నివారణలో వైద్యులు భాగస్వాములు కావాలని పిలుపు
- అంతర్జాతీయ స్థాయి వైద్య సదస్సు నిర్వహణపై హర్షం



హైదరాబాద్: డాక్టర్లు కేవలం వైద్య నిపుణులే కాకుండా సమాజానికి మార్గనిర్దేశకులని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను డాక్టర్‌ను కాదని, కానీ 'సోషల్ డాక్టర్'గా ప్రజల ఆరోగ్యానికి బాధ్యత వహిస్తున్నానని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో శనివారం నిర్వహించిన ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో భాగంగా ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి వైద్య సదస్సు నిర్వహించటం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. భారత్‌తో పాటు ఆగ్నేయాసియా దేశాల నుంచి 500 మందికి పైగా యువ కార్డియాలజిస్టులు ఈ సదస్సుకు హాజరుకావడం అభినందనీయమన్నారు. ఇప్పటికే విజయవంతమైన వైద్యులుగా పేరు పొందినవారు కూడా తమ జ్ఞానం, నైపుణ్యాలను మరింతగా పెంచుకోవాలనే తపనతో ఇలాంటి సదస్సుల్లో పాల్గొనడం ప్రశంసనీయమని చెప్పారు. నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యమని, కొత్త విషయాలు తెలుసుకోవడం, నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవడం మానేస్తే కెరీర్‌కే ముగింపు పలికినట్టేనని సీఎం హెచ్చరించారు. సాంకేతికత అతి వేగంగా మారుతున్న నేపథ్యంలో వైద్య రంగం కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానంతో ముడిపడుతోందన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా వైద్యులు తమను తాము సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అయితే ఎంతటి టెక్నాలజీ వచ్చినా ప్రజల నాడి పట్టుకోవడం, మానవీయ విలువలను మర్చిపోవద్దని హితవు పలికారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ అనుబంధ రంగాల్లో హైదరాబాద్ ఆవిష్కరణల కేంద్రంగా వేగంగా ఎదుగుతోందని సీఎం తెలిపారు. డాక్టర్ కావాలని చాలామంది కలలు కంటారని, కానీ అందరికీ ఆ అవకాశం దక్కదని చెప్పారు. అందుకే డాక్టర్లు సమాజంలో ఒక ప్రత్యేక వర్గమని, ప్రజల ప్రాణాలు కాపాడే గొప్ప బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రజా ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హెల్త్ పాలసీలను మెరుగుపరచడంలో వైద్యుల సహకారం కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి వైద్యుల సూచనలు, సలహాలు ఎంతో అవసరమని, వాటితో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీసుకునే ప్రతి నిర్ణయంలో వైద్యుల అనుభవం, అవగాహన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల గుండె జబ్బులతో అకస్మాత్తుగా మరణాలు పెరుగుతున్నాయనే అంశంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గుండె జబ్బులను

(మిగతా 2వ పేజీలో)

## ఇంకా కసి తీరకపోతే నాకు విషమిచ్చి చంపండి

- తప్పుడు కథనాలతో మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన
- రాజకీయాలే తప్ప వ్యాపార ఉద్దేశాలు లేవని స్పష్టం
- మహిళా ఐఏఎస్‌లపై అసత్య ప్రసారాలపై తీవ్ర ఆగ్రహం
- 20 రోజుల్లో విచారణ పూర్తి చేసి చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనే కుట్ర ఉందని ఆరోపణ
- సినిమా టికెట్ల ధరల పెంపుపై తాను సంతకం చేయలేదని క్లారిటీ



హైదరాబాద్, జనవరి 10 : "నా కుమారుడు ప్రతీక్ మరణంతోనే నేను సగం కుంగిపోయాను. అయినా ఆ అపారమైన బాధ నుంచి బయటపడి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లో కొనసాగుతున్నాను. అంతే తప్ప నాకు వేరే ఎలాంటి ఉద్దేశాలు లేవు. నాకు రాజకీయమే తప్ప వ్యాపారాలు లేవు" అంటూ రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో తనపై ఇష్టానుసారంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇంకా మీ కసి తీరకపోతే నాకు విషం ఇచ్చి చంపండి. అంతేగానీ మానసికంగా వేధించడం ఎందుకు!? నాలాంటి వాడిని వేధించి మీరు సాధించేది ఏంటి!?" అంటూ తీవ్రస్థాయిలో ఆక్రోశించారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన వ్యక్తినని గుర్తు చేసిన కోమటిరెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ పేరుతో పేదలకు సాయం చేస్తున్నానని చెప్పారు. అయినా తనపై ఆధారాల్లేని కథనాలను ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్ధరాత్రి బైక్‌పై వెళ్లారని, సీఎంవోలో మహిళ తిరుగుతోందని, ఇన్‌చార్జి మంత్రులపై కూడా నిరాధార కథనాలు ప్రసారం చేస్తున్నారని మండిపడ్డారు. తాజాగా నల్లగొండ మంత్రిగా తనను లక్ష్యంగా చేసుకుని అసత్య ప్రచారం

(మిగతా 2వ పేజీలో)



## 3 వేల కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

**మక్తామహబూబ్‌పేటలో ఆక్రమణల తొలగింపు**

- శేరిలింగంపల్లి మండలం సర్వే నంబరు 44లో 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌పై పోలీసుల విచారణ.. సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్, ముఠాపై లోతైన దర్యాప్తు
- ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్, బోర్డు ఏర్పాటు.. రాంపల్లిలో వాటర్ బోర్డుకు చెందిన 4 ఎకరాల భూమి రక్షణ

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్తామహబూబ్‌పేట సర్వే నంబరు 44 పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణలను హైడ్రా శనివారం తొలగించింది. ఆక్రమణల వెనుక పెద్ద ఎత్తున మోసం జరిగినట్టు స్పష్టమైంది. ఈ క్రమంలోనే హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సర్వే నంబరు 44లో రేకులతో ప్రహరీ వేసి ఆక్రమణలో ఉంచుకున్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలాన్ని పూర్తిగా ఖాళీ చేయించి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ భూమి విలువ సుమారు రూ.3 వేల కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ భూమి కబ్జాకు నకిలీ రిజిస్ట్రేషన్

(మిగతా 2వ పేజీలో)

### రాజకీయాలకే పరిమితమవ్వాలి..

## వ్యక్తిగత వ్యాఖ్యలు సరికాదు

- బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్ర విమర్శలు
- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్
- ఉద్యోగాల అంశంపై బీఆర్ఎస్‌తో బహిరంగ చర్చకు సిద్ధమన్న కాంగ్రెస్
- సర్పంచ్, ఉప ఎన్నికల ఫలితాలే ప్రజా పాలనకు నిదర్శనమన్న గౌడ్
- వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించే కథనాలు శ్రేయస్కరం కాదని వ్యాఖ్య
- సినిమా టికెట్ ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలని సూచన



హైదరాబాద్, జనవరి 10 : రాజకీయాల్లో విమర్శలు విధానాలు, పాలన వరకే పరిమితమవ్వాలని, వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్, హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా, మతి భ్రమించినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అవినీతి ఆరోపణలు, పార్టీ పేరు మార్పు అంశాలపై కవిత లేవనెత్తిన ప్రశ్నలకు దమ్ముంటే కేటీఆర్, హరీశ్‌రావు సమాధానం

(మిగతా 2వ పేజీలో)



**పీఎస్ఎల్‌వీ సీ-62 రాకెట్ ప్రయోగానికి కౌంట్ డౌన్**

నేటి మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రక్రియ ప్రారంభం

సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం

# స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### ముచ్చటైన ముగ్గులు.. అందమైన హరివిల్లులు







రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ అనగానే మన అందరికీ గుర్తుకొచ్చేది రంగురంగుల ముగ్గులు, స్ఫూర్తి కళాశాల ఉపాధ్యాయునీలు, విద్యార్థినిలు కలసి వారు వేసిన ముగ్గులు శోభాయమానంగా, చూడముచ్చటగా రంగురంగుల ముగ్గులు వేసి కళాశాల ప్రాంతాన్ని అందమైన హరివిల్లుగా మార్చారు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది ముందస్తుగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# కల్లెట్ల బిక్షపతి సగరకు కన్నీటి వీడ్కోలు.. అంతిమయాత్రలో కదలి వచ్చిన బంధుమిత్రగణం!

### అంతిమయాత్ర లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, బొల్ల శివశంకర్, బ్రహ్మర్షి శ్రీనివాస శర్మ,



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ యునాని క్లినిక్ లో సూపర్ గా పనిచేస్తున్న కల్లెట్ల బిక్షపతి సగర గుండెపోటుతో మృతి చెందారు, ఈ సందర్భంగా కల్లెట్ల బిక్షపతి సగర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్, బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ, మాజీ యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, సికిలమెట్ల శ్రీహరి, జాతీయ చేనేత రాజకీయ వేదిక అధ్యక్షులు, బొల్ల శివశంకర్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రముఖ న్యాయవాదులు రాపర్తి వెంకటేష్ గౌడ్, ఆలేటి యాదగిరి సాగర్ భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిషాన్ పటేల్, రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, ప్రముఖ రియాల్టర్స్ నీళ్ల శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బచ్చన గౌని గాలయ్య, ఢిల్లీ వెంకట్ గౌడ్, నీళ్ల లింగ స్వామి గౌడ్, తండ నరసింహ గౌడ్, సురపల్లి సత్యనారాయణ, నీళ్ల నరసింహ గౌడ్, నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు కల్లెట్ల బిక్షపతి సగర అంతిమయాత్రలో పాల్గొన్నారు





# పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్

### నేటి మధ్యాహ్నం 12.17 గంటలకు ప్రక్రియ ప్రారంభం

### సోమవారం ఉదయం 10.17 గంటలకు ప్రయోగం

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ-- 62 రాకెట్ ప్రయోగంతో 2026లో భారత్ శుభారుంభం చేస్తుంది. నాలుగు దశల రాకెట్ అనుసంధాన ప్రుక్రియ పూర్తి చేసి ఎంఎస్టీ నుంచి ప్రయోగవేదికకు అనుసంధానం చేశారు. దీనికి సంబంధించి శనివారం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వుహించి ప్రుయోుగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోుర్డుుకు అప్పుగించాురు. అనంతరం లాంచ్‌ఆ్యథరైజేషన్ సమావేశం నిర్వహించి ప్రుయోగసమయాన్ని, కౌంట్‌డౌన్ సమయాున్ని అధికారిుకంగా ప్రకటించారు. ఆదివారం మ్యుధ్యాుహ్నం 12.17 గంటలకు కౌంట్‌డౌన్ నిర్వహించుేందుకు సన్నాహాలు చేశారు. సోమవారం ఉదుయం 10.17 గంటలకు ప్రయోగం చేయనున్నట్టు ల్యాుబ్ చైర్మన్ ఈఎస్ పద్మకుమార్ ప్రకటించారు. పీఎస్ుఎల్ువీ రాకెట్ సిరీస్‌లో ఈ ప్రయోగం 65వది కాుముడం విశేషం. పీఎస్ఎల్వీ--డీఎల్ అంటే రెండు స్ట్రాపాన్ బూుస్టర్లు రాకెట్ వెర్షన్‌లో ఇది ఐదో ప్రయోగం.

**పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ వివరాలు**

పీఎస్ఎల్వీ సీ--62 రాకెట్ 44.4 మీటర్ల పొడవు కలిగి ప్రయోగ సమయంలో 260.1 టన్నుల బరువు ఉంటుంది. ప్రయోగంలో నాలుగుదశలను 18.9 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. రాకెట్ మొదటి దశలో రెండు స్ట్రాపాన్ బూస్టర్లలో నింపిన 24.4 టన్నుల ఘన ఇంధనం, కోర్ అలోన్ దశలో నింపిన 139 టన్నుల ఘన ఇంధనంతో 112.06 సెకెండ్లకు పూర్తి చేయనున్నారు. రాకెట్ దూసుకెళుతున్న తరుణంలోనే 107.86 సెకెండ్లకు శాటిలైట్‌కు రక్షణ కవచంగా ఉన్న హీట్‌షీల్డ్ విడిపోతాయి. అంటే మొదటి దశ ప్రయాణ సమయంలోనే విడిపోతాయన్నమాట. అనంతరం 41.8 టన్నుల ద్రవ ఇంధనంతో 263.36 సెకెండ్ల



రెండోదశ, 7.66 టన్నుల ఘన ఇంధనంతో 494.72 సెకెండ్లకు మూడో దశ, 2.5 టన్నుల ద్రవ ఇంధనంతో 984.62 సెకెండ్లకు నాలుగోదశను కటాఫ్ చేస్తారు. ఆ తర్వాత నాలుగోదశలో ద్రవ ఇంధన మోటార్‌తోనే 1074.62 సెకెండ్లకు (18.9 నిమిషాల్లో) ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేయనున్నారు. ఈ ప్రయోగంలో 1485 కిలోల బరువు కలిగిన ఈవోఎస్--ఎన్1 ఉపగ్రహాన్ని భూమికి 600 కిలో మీటర్ల ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. మరో 10 సెకెండ్ల తర్వాత 14 స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను కూడా 600 కిలోమీటర్ల ఎత్తులోనే ప్రవేశపెడతారు. అనంతరం పీఎస్--4 దశను రీస్టార్ట్ చేసి స్పెయిన్‌దేశానికి చెందిన కిడ్ అనే పేలోడ్‌ను ప్రవేశపెట్టి ఈ రెండో దశలో పసిఫిక్ మహాసముద్రంలోకి పడేలా డిజైన్ చేశారు.

# ప్రధానమంత్రి ఖేల్ సంసద్ లో పాల్గొనండి

### బిజెపి సీనియర్ నాయకుడు కొయ్యడ నర్సింగ్‌గౌడ్



హైదరాబాద్, వార్త మిర్రర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ మినిస్టర్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో పాల్గొనాలనుకున్నవారు తమ బూత్ పరిధిలో పేర్లను నమోదు చేసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు కొయ్యాడ నర్సింగ్ గౌడ్ కోరారు. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్ నగర్ పోలింగ్ బూత్ 5, 19 పరిధిలోని యువతి యువకులు తమ పేర్లను ఆయా బూత్ పరిధిలలో నమోదు చేసుకోవాలని సూచించారు. కబడ్డీ, ఖో ఖో, క్రికెట్, టాగ్ ఆఫ్ వార్, వాలీ బాల్, మ్యూజికల్ చైర్ తదితర క్రీడాంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. యువతి యువకుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తుందని కొయ్యడ నర్సింగ్ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా బస్తీలలోని యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడానికి ఎటువంటి ఎంట్రీ ఫీజు ఉండదని, అన్ని క్రీడాంశాలలో ఉచిత ప్రవేశం కల్పిస్తారని తెలిపారు. ఈ క్రీడోత్సవాలను ఖైరతాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు గూడెపు మాధవి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు.

# తెలంగాణను వణికిస్తున్న చలి.. దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**తెలంగాణ వ్యాప్తంగా భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు**

**12 జిల్లాల్లో 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**రాష్ట్రానికి మరో మూడు రోజుల పాటు చలి హెచ్చరిక జారీ**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నేను సోషల్ డాక్టర్!: సీఎం రేవంత్

నివారించే మిషన్‌లో వైద్యులు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు సీపీఆర్ శిక్షణను స్వచ్ఛందంగా అందించేందుకు కార్డియాలజిస్టులు ముందుకొస్తే అనేక ప్రాణాలను కాపాడగలమని చెప్పారు. నివారణపై అవగాహన పెరిగితే సమాజం మొత్తానికి లాభం చేకూరుతుందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో క్వాలిటీ ఆఫ్ కేర్‌పై అందరూ దృష్టి పెట్టాలని, వైద్య రంగంలో భారత్ ప్రపంచంలోనే ఉత్తమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి వైద్యుడు వృత్తిపరంగా అత్యుత్తమంగా ఎదగాలన్నదే తన కోరికని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫెలోస్ ఇండియా ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శరత్ రెడ్డి, మెడికవర్ సీఎండీ డాక్టర్ అనిల్ కృష్ణ, సీఈవో డాక్టర్ హరికృష్ణ, మాజీ సీఎస్ఐ అధ్యక్షుడు పీసీ రథ్ తదితరులు పాల్గొన్నారు.

## 3 వేల కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

కీలకంగా మారినట్టు విచారణలో తేలింది. 159 సర్వే నంబరుకు సంబంధించిన పత్రాలను చూపించి, సర్వే నంబరు 44లోని భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు గుర్తించారు. ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న రంగారెడ్డి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్--2 కె. మధుసూదన్ రెడ్డిని రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ హనుమంతు ఈ నెల 6న సస్పెండ్ చేశారు. అదే విధంగా ఈ నకిలీ డాక్యుమెంట్ల వెనుక ఉన్న ముఠా వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. శేరిలింగంపల్లి ఏసీపీ సబ్‌రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ సంతోష్‌రెడ్డిని విచారణకు పిలిచి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉందన్న అంశాలపై ప్రశ్నించారు. ఈ కేసులో ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇక మరోవైపు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి గ్రామంలోనూ హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. సర్వే నంబరు 388లో వాటర్ బోర్డుకు చెందిన 4.01 ఎకరాల భూమిని స్థానికులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా, వాటర్ బోర్డు హైడ్రా సహాయాన్ని కోరింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారులు ఆ భూమి పూర్తిగా ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించినదేనని నిర్ధారించారు. దీంతో ఆ స్థలాన్ని ఖాళీ చేయించి ఫెన్సింగ్ వేసి, వాటర్ బోర్డుకు చెందిన భూమిగా బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా చేపడుతున్న చర్యలు అక్రమార్కులకు హెచ్చరికగా మారాయని అధికారులు పేర్కొన్నారు.

### రాజకీయాలకే పరిమితమవ్వాలి..

# వ్యక్తిగత వ్యాఖ్యలు సరికాదు

చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నిరుద్యోగుల ఉసురు తగిలే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోందని, దీనికి నిదర్శనమే ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ 70 శాతం పైగా స్థానాలు గెలుచుకుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 25 వేలకుపైగా మెజారిటీతో విజయం సాధించామని గుర్తుచేశారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ ప్రజలకు చేస్తున్న పాలనపై ప్రజలు ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో 90 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వెలువడుతున్న వార్తా కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కథనాలు సమాజానికి శ్రేయస్కరం కాదని స్పష్టం చేశారు. జిల్లాల పేర్ల మార్పు వంటి అంశాలను పక్కనపెట్టి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని బీజేపీ నేతలకు హితవు పలికారు. సినిమా టికెట్ల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ఊర్కొండ మండలం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే ఉండాలి

**- అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి**

**- ఊర్కొండ ను జడ్చర్ల తో కలపొద్దు**

**- అఖిలపక్ష జేఏసీ డిమాండ్**





కల్వకుర్తి, జనవరి 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో ఊర్కొండ మండల నాయకులు శనివారం మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన స్వార్థపూరిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, ఊర్కొండ మండలాన్ని జడ్చర్ల రెవెన్యూ డివిజన్‌లో కలపడం సముచితం కాదని స్పష్టం చేశారు. కల్వకుర్తికి కూతవేటు దూరంలో ఉన్న ఊర్కొండను, 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న జడ్చర్లతో కలపడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజనలో భాగంగా కొత్తగా రెవెన్యూ డివిజన్లు ఏర్పడితే, ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే, ఇదే తరహాలో నిరాహార దీక్షను కొనసాగిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్, బీజేపీ పాలమూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, బీజేపీ ఊర్కొండ మండల అధ్యక్షులు కటికే రాజేందర్ గౌడ్, కె. వెంకట్ గౌడ్, పి. శ్రీనివాస్ రెడ్డి, బి. జంగయ్య, కానుగుల జంగయ్య, తాడెం చిన్న, రాములు, రాజశేఖర్, అయోధ్య, కృష్ణ, నరేందర్ గౌడ్, జంగయ్య యాదవ్, వీరస్వామి, బొజ్జన్న, తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యల పై బస్తీబాట.

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



కల్వకుర్తి ఆమనగల్ వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలో సమస్యలను తెలుసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీబాట నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 13వ వార్డులో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్,ఆ వార్డు ముఖ్య నాయకులు గుజ్జరి గోపి, చాంద్ పాషా, అచ్చయ్య రమేష్ ఆధ్వర్యంలో శనివారం బస్తీబాట నిర్వహించారు. బస్తీబాటకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కాలనీలో తిరుగుతూ కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ లైట్లు,త్రాగునీరు డ్రైనేజీ, రోడ్లు,పారిశుద్ధం మౌలిక వసతులపై ప్రజలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదని ఆరోపించారు. మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, ఎంగలి రఘు, కమటం వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండం యాదగిరి, శ్రీరాములు, దార యాదయ్య, ముజాహిద్,లలితమ్మవిమలమ్మ, కాజా, అషు, అజ్జు కుర్షిత బేగం,అమృతమ్మ, కళావతి,భారతమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ ను సైబరాబాద్ కార్పొరేషన్ లో కలపాలి...

**మీర్పేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10 :

ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ మన హైదరాబాద్ నగరాన్ని మహా నగరముగా చేసే యువచనలో భాగంగా చుట్టుపక్కల మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ ను విలీనం చేసి గ్రేటర్ హైదరాబాదును 300 డివిజన్లుగా ఏర్పాటు చేసినారు అందులో మూడు కార్పొరేషన్లు గా విభజించాలని నిర్ణయం చేసే క్రమంలో మా యొక్క ప్రాంతాలను కొన్ని డివిజలు సర్కిలు చేసి మరియు జోన్లుగా విభజించారు శంషాబాద్ జోన్ ను ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ లో కలిపి మా యొక్క ప్రాంతాలన్నిటికీ తీవ్రమైన అన్యాయము చేస్తున్నారని మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి అన్నారు శనివారం ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పాతబస్తీలోని ప్రాంతము ఎక్కువగా హైదరాబాద్ కార్పొరేషన్ కలదు అక్కడ నివసించేవారు వారి దగ్గరే అధిపత్యము ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మా ప్రాంతము ఇట్టి కుట్ర వలన తీవ్రమైన నష్టము వాటిల్లుతున్నది. కాబట్టి ఇట్టి విషయమై మేము అందరమూ చాలా తీవ్రముగా ఖండిస్తున్నాము ఇక్కడ నివసించే అందరమూ అన్ని కాలనీ వాసుల ప్రజలము కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేయుటకు నిర్ణయము తీసుకున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన మానుకొని పక్షంలో మా యొక్క ప్రాంతం అన్ని కాలనీ వాసులు మహిళలు యువకులు అందరూ దీనిపై ఏంతటి పోరాటానికైనా సిద్ధమైం మేము అందరము రాజకీయ నాయకులము కూడా పార్టీలకు అతీతంగా ఏకమై అఖిల పక్షం ఏర్పాటు చేసుకుని మా యొక్క శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ ను సైబరాబాద్ కార్పొరేషన్ లో కలుపుట కొరకు ఎలాంటి పోరాటలకైనా సిద్ధంగా ఉన్నాము కావున మా యొక్క శంషాబాద్ జోన్ కొత్తగా ఏర్పాటు అయ్యే సైబరాబాద్ కార్పొరేషన్ లో కలపాలని పత్రిక ముకంగా తెలియజేశారు

# అధికారుల నిర్లక్ష్యం కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు

**- కాలనీ వాసులతో కలిసి మురుగు నీటి అడ్డంకులను తొలగిస్తాం**

**- శ్రీరాములు అందెల**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ లోని బడంగ్ పేట్ డివిజన్ లో ఎస్ఎన్డీపీ మరియు ట్రంక్ లైన్ అస్తవ్యస్తం నిర్మాణం కారణంగా డ్రైనేజీ ప్రవాహాన్ని ఆపివేయడంతో భీష్మ నగర్, సాయి నగర్, సాయి గోకుల్ నగర్, సాయి కృష్ణ ఎన్క్లేవ్, నవయుగ కాలనీ, గండారెడ్డి కాలనీతో పాటు బడంగ్పేట్ గ్రామ దోబిగాట్ ప్రాంతం మొత్తం మురుగు నీటితో నిండిపోయింది. ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల ముప్పు తీవ్రంగా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య భయంతో వణికిపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మురుగు నీటితో పాటు దోమల బెడద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, కాలనీ వాసులతో కలిసి మురుగు నీరు పోకుండా అడ్డుగా పెట్టిన అడ్డంకులను తొలగిస్తాం అని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తక్షణమే డ్రైనేజీ నీరు ప్రవాహంలోకి రావడం, ఫాగింగ్ నిర్వహించడం, యాంటీ లార్వా చర్యలు చేపట్టడం ద్వారా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహించారని శ్రీరాములు మండిపడ్డారు. ప్రజలు కట్టిన పన్నులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ట్రంక్ లైన్ ఉపయోగానికి లేకుండా పోవడం ఘోర వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం తప్పదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి, బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సైదులు, రేసు నరసింహ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లోకం, కుంటి భాస్కర్, బంగారు సురేష్, దేశపాక జగన్, బంగారు రాహుల్, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ రూంలో హైదరాబాద్ జిల్లా రోడ్డు భద్రతా సమావేశం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 10.... :నగరంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత చర్యలను సమీక్షించేందుకు హైదరాబాద్ జిల్లా రోడ్డు భద్రతా సమావేశం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్, జిల్లా కలెక్టర్ హరిష్ చందన, రవాణా శాఖ సంయుక్త కమిషనర్ రమేష్ తో పాటు, ఆర్టీసీ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ (ఆర్అండ్‌బి) మరియు అనుబంధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో హైదరాబాద్ ఆర్‌టీఏ సభ్యులు నేతికార్ సురేష్ లాల్ పాల్గొని, నగరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడం, రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయడం వంటి అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనల కఠిన అమలు, రహదారి మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించేందుకు ఆధునిక సాంకేతికత వినియోగం అత్యవసరమని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రయాణికులు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశం తీర్మానించింది.



## డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డబిల్ గుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మయాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చని అన్నారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షులు యాదిష్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.



## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ అమృతోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 10

సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయం పై 1025 జనవరిలో గజనీ మహమ్మద్ అత్యంత క్రూరమైన దాడి చేసి ఈ ఏడాది 2026 నాటికి 1000 సంవత్సరాలు..భారతీయ చరిత్రలో అత్యంత పవిత్రమైన ఆలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ, ఎంతోమంది అవిరళ కృషి ఫలితంగా నేడు సోమనాథ్ ఆలయ వైభవం ప్రపంచవ్యాప్తంగా వెలుగొందుతోంది... ఆలయ పునరుద్ధరణలో కీలక ఘట్టం 1951లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి నేటికీ 75 ఏళ్లు ( అమృతోత్సవం ) పూర్తవుతుంది. ఇట్టి చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని శని వారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ఓంకార జపం చేస్తూ పంచాక్షరి నామాన్ని సామూహికంగా జపం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ఆలయ నిర్వాహకులు ఏనుగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి కునారపు భుమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య, తోకల శంకర్, నాయకులు బొడుగం శ్రీకాంత్ రెడ్డి, సామల్ల సతీష్, శ్రీగద్దె సుమన్, కైరం సుదర్శన్, కట్కం కిషోర్, దాసరి సంతోష్, సదుల అశోక్, తిరుకోవెల సురేందర్, సందెల అభి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రథసప్తమి ఉత్సవ కార్యక్రమాల ఆహ్వానము పోస్టరు ఆవిష్కరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 10శ్రీ సూర్య ధన్వంతరి సహిత ధనలక్ష్మి దేవాలయము జగిత్యాలలో రథసప్తమి ఉత్సవ కార్యక్రమాల ఆహ్వానము పోస్టరును శని వారం రోజు మెడికల్ కాలేజీ గేస్ట్ హౌస్ లో మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్షణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజెంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్ అవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ అండ్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామ లింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్షి వడ్లగట్ట శంకర్, సహాయ కార్య దర్షి భారతాల రాజసాగర్, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## అల్లీపూర్ శ్రీ వాణి ఈ టెక్నో స్కూల్ లో ఘనంగా సంక్రాతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 10జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లోని శ్రీ వాణి ఈ టెక్నో స్కూల్ లో శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు అలరించాయి. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. గాలిపటాలను ఎగరవేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అత్తినేని భాగ్య లక్ష్మి శంకర్ రంగవల్లులను పరిశీలించి రంగవల్లులు మహిళలు, విద్యార్థినుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రకృతి పరిరక్షణ, సంక్రాంతి పండుగ సంప్రదాయం ఉట్టిపడేలా అందంగా ముగ్గులు వేసిన విద్యార్థినులను అభినందించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని లు ---, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 500 హెల్మెట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎస్పి పవవార్, సబ్ కలెక్టర్ అమిత్







మిర్యాలగూడ, జనవరి 10:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ నందు నల్గొండ పోలీసు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో హెల్మెట్ - నో పెట్రోల్, రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగాశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్,డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు పట్టణంలోని దాదాపు 500 మంది ద్విచక్ర వాహనదారులకు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు.అనంతరం ద్విచక్ర వాహనదారులు అందరితో కలిసి హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసే వారు హెల్మెట్ ధరించడం ద్వారా వారి ప్రాణాలతో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా కాపాడినవారు అవుతారని అన్నారు. హెల్మెట్లు ధరించడం ద్వారా కాలుష్యం నుంచి కూడా మనని మనం రక్షించుకోవచ్చని అన్నారు. నేటి నుంచి పెట్రోల్ బంక్ లలో హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయకుండా పక్కద్బందిగా కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి

### రైతు సంఘం



మిర్యాలగూడ , జనవరి 10:-( వార్త మిర్రర్) మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సిఐటియు, ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘాశీ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాత శనివారం మిర్యాలగూడ మండలం భాగ్యగోపసముద్రం తండాకు చేరుకుంది. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం కోసం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మోడీ ప్రభుత్వ విధానాలపై ప్రచార జీపుజాత నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కార్మికులు, కర్షకులను, వ్యవసాయ కార్మికులను, కలుస్తూ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై వారికి అవగాహన కల్పిస్తూ ఈనెల 18న నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని వాటిని, జయప్రదం చేయాలని కోరారు.లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందని విమర్శించారు. ఈ చట్టాలు అమలు అయితే కార్మిక వర్గం నిరాధారులుగా మారుతారని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టం తెచ్చి ఉపాధి కూలీల పొట్టలు కొట్టే చర్యలకు పూనుకుందన్నారు. నూతన విద్యుత్ సవరణ చట్టం 2025 ద్వారా భవిష్యత్తులో రైతాంగానికి, పేదలకు ఇస్తున్న ఉచిత కరెంటును రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ఈ 2 సంవత్సరాల కాలంలో నూతన ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్పజెప్పుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాలు నింపుతూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ విధానాలపై రైతు, వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనవరి నెల నుంచి ఫిబ్రవరి 12 వరకు ఈ ప్రభుత్వ విధానాలపై పెద్ద క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే జీపు జాత చేస్తున్నామని, జీపు జాత కార్యక్రమాలను రైతాంగం కార్మిక వర్గం ప్రజలు సహకరించి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, భాగ్య గోపసముద్రంతండా సర్పంచ్ సరస్వతి రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాఖ కార్యదర్శి రవి, నాయకులు హోస్య, సైదా నాయక్, బాబు, శ్రీను పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ సంస్థకు 'ఉత్తమ జాతీయ సేవా పురస్కారం'



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 10...గత 14 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న 'ప్రపంచ పర్యావరణ సంస్థ' కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన 'సేవా దివాస్' కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థకు "ఉత్తమ జాతీయ సేవా పురస్కారం" ప్రధానం చేశారు.గల్లీ నుండి ఢిల్లీ దాకా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా, వేలాది ర్యాలీలు, అవగాహన సదస్సులతో లక్షలాది మంది విద్యార్థులు, ప్రజలను చైతన్యపరుస్తున్న ఏకైక సంస్థగా గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ పురస్కారాన్ని సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్, జాతీయ యువజన విభాగం కార్యదర్శి సుమేర్ , కార్యక్రమ కోఆర్డినేటర్లు రోహిత్ రెడ్డి మరియు శివ స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ భద్ర మాట్లాడుతూ...దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. తమ సంస్థ ఆవిర్భావం నుంచి తెలుగు జాతి సంస్కృతి కోసం, తెలుగువారి ఐక్యత కోసం మరియు భవిష్యత్తు తరాల మనుగడ కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, లింగ భేదం లేకుండా సర్వ మానవాళి సంక్షేమం కోసం, భూమి మీద ఉన్న సమస్త జీవజాతి రక్షణ కోసం తమ సంస్థ కృషి చేస్తోందని, ఇప్పటికే వందలాది అవార్డులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మరియు కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్'తో కలిసి సంయుక్తంగా పనిచేస్తామని తెలిపారు.'మాటా' అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ...ప్రపంచంలో ఏ సంస్థ చేయలేని విధంగా, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా కాలుష్యం మీద యుద్ధం చేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థ సేవలు గొప్పవని కొనియాడారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణను ఒక నిరంతర కార్యక్రమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 'మాటా' బృందం మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సంస్థ సేవలను అభినందించారు.

# త్రీనీటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ.. ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల..







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 10ఇల్లును చూసి ఇల్లాలిని అంచనా వేసే నానుడిగా ఇంటి ముందు ఉన్న ముగ్గుతో ఇల్లాలి గుణగణాలను అంచనా వేస్తారంటూ వాటిని అందంగా తీర్చిదిద్దడానికి చౌటుప్పల్ మండల కేంద్రంలోని త్రీనీటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సంక్రాంతి పండుగను లక్ష్మీదేవిగా భావించే ముగ్గుల పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను 20 గ్రూపులుగా విభజించి గ్రూపుకు 11 మంది చొప్పున ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సాంప్రదాయ ముగ్గులతో పాటు రంగురంగులతో భోగి, సంక్రాంతి ,కనుమ పండుగల విశిష్టతను తెలుపుతూ అందమైన ముగ్గులతో పోటీలలో పాల్గొనడం అయినది.ఈ ముగ్గులలో రైతే దేశానికి వెన్నెముక అన్నదాత అని ధాన్య గారాల, మహిళల సాధికారత, నూతన విద్యా విధానం చరవాణి వల్ల లాభనష్టాలు కళ్లకు కట్టినట్లు వేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా 5116 అనూష జట్టు, రెండవ బహుమతిగా 4116ల కే శ్రీదేవి జట్టు ,మూడవ బహుమతిగా 3116 జై శ్రీదేవి జట్టు, అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,చైర్మన్ కేవీపీ కృష్ణారావు,కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ప్రెసిడెంట్ వెన్ రెడ్డి సంధ్య,త్రినిటీ శ్రేయోభిలాషులు కరుణ, స్వప్న, పాల్గొన్నారు




## మునిసిపల్ ఎన్నికలు -2026లో పోటీ చేసే అభ్యర్థుల డిపాజిట్ వివరాలు

మిర్యాలగూడ జనవరి 10:- (వార్త మిర్రర్) మునిసిపల్ ఎన్నికలు -2026లో మునిసిపల్ కౌన్సిలర్, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గా పోటీ చేసే అభ్యర్థులు చెల్లించాల్సిన డిపాజిట్ లను నిర్ణయించి నిర్దేశిస్తు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులను ఈ నెల 8న జారీ చేసింది. ఉత్తర్వులను ఆయా మునిసిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల కమీషనర్లు, రిటర్నింగ్ అధికారులకు, రాష్ట్ర మునిసిపల్ పరిపాలన డైరెక్టర్, కమీషనర్లకు, ప్రాంతీయ డైరెక్టర్లకు పంపించారు. మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బిసియేతరులు వార్డు అభ్యర్థిగా పోటీ చేసే వారు రూ.2,500లు, ఎస్సి, ఎస్టీ, బిసి అభ్యర్డులు రూ.1,250 చెల్లించాలని, కార్పొరేషన్ లో కార్పొరేటర్ గా పోటీ చేసే ఎస్సీ, ఎస్టి, బిసి అభ్యర్థులు రూ.5,000లు ఎస్సీ ఎస్టి బిసి అభ్యర్థులు రూ.2,500లు చెల్లించాలని పేర్కొన్నది.



## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సగరుల సత్తా చాటాలి.

కల్వకుర్తి జనవరి 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్రంలో సగర (ఉప్పర) సమాజం రాజకీయంగా బలోపేతమవ్వాలనే సంకల్పంతో కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్‌లో గల సగర సంఘం భవనంలో శనివారం కల్వకుర్తి మండల అధ్యక్షులు వావిలాల సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సగర కార్యనిర్వాహక కార్యదర్శి పడకంటి వివేకానంద సగర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పడకంటి వివేకానంద సగర మాట్లాడుతూ..సగర సమాజం చైతన్యవంతంగా మారాలని, రాజకీయంగా ఎదగడం ద్వారానే సామాజికంగా ఆర్థికంగా బలోపేతమవుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు సగరులను గుర్తించి, ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.సగర సమాజం సూర్యవంశ క్షత్రియుల వారసులుగా ప్రాచీన చరిత్ర కలిగినప్పటికీ, సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన స్థితిలో ఉందని, రాజకీయ శక్తి ద్వారానే ఈ సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన నొక్కి చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో సగరుల సత్తా చాటేందుకు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపొందిన సర్పంచ్ వార్డు మెంబర్లకు ఘనంగా శాలువాతో సత్కరించి పలువురు అభినందనలు తెలియజేశారు.అనంతరం ..విశిష్ట అతిథిలుగా జిల్లా కోశాధికారి పడకంటి రాజు , ముఖ్య సలహాదారులు వావిలాల భీమయ్య , కల్వకుర్తి మండల గౌరవ అధ్యక్షులు శేగూరి దుర్గయ్య పట్టణ అధ్యక్షులు రొట్టె రాజు సగరుల చేతుల మీదుగా కల్వకుర్తి సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు, గ్రామల సంఘం సభ్యులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాల పునర్వ్యవస్తీకరణలో మిర్యాలగూడను జిల్లాగా చేయాలిలిజిల్లా సాధన సమితి

మిర్యాలగూడ జనవరి 10:- (వార్త మిర్రర్)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల పునర్వ్యవస్థికరణలో మిర్యాలగూడకు ప్రాధాన్యత ఇచ్చి కొత్త జిల్లాగా చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ సభ్యులు, సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో మిర్యాలగూడను జిల్లా చేయాల్సి ఉన్న రాజకీయ ప్రాధాన్యం దృష్ట్యా మిర్యాలగూడ జిల్లా రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. జిల్లా ఏర్పాటులో గతంలో జరిగిన తప్పిదాలను సవరించి అన్ని వనరులు, అర్హతలున్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరారు. గతంలో జిల్లా సాధన కోసం మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్ నగర్ నియోజకర్గంలో వివిధ రూపాలలో ఆందోళనలు చేసినట్లు చెప్పారు. ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీల నాయకులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం హామి ఇచ్చారని వాటిని నెరవేర్చాలని కోరారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూలిపాల ధనుంజయనాయుడు తెలిపారు. జిల్లా సాధన కోసం జరిగే ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు రాపోలు పరమేష్ , ఖాజాహమీదొద్దిన్, అస్లాం, రంగా శ్రీనివాస్, పి.యాదగిరి, బొంగరాల మట్టయ్య, నానిక్యనాయక్, మక్లా నాయక్, జయరాజు, తిరుపతయ్య, పరికే భరత్, కామరాజు వెంకట్, పాల్గొన్నారు.



## రైతు నమోదుపై రైతులకు అవగాహనా కల్పించిన వ్యవసాయ అధికారులు

మిర్యాలగూడ, జనవరి 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం, తుంగపాడు, శ్రీనివాస్ నగర్, మిర్యాలగూడ రైతు వేదికలలో శనివారం రైతులకు పిఎం- కిసాన్ క్రింద రైతు నమోదుపై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి.సైదా నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి రైతులకు అందించే అన్ని పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడతాయని, అందువల్ల రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లబ్ధి పొందాలంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏఇఓ షఫీ, సంబంధిత సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.